నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
25 సోమవారం, మార్చి 2024 పేజీలు: 08

# కోడ్ ఉల్లంఘనపై కొరడా..!

## ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులు మొత్తం 194, పరిష్కారం 193

కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమా వళి ఉల్లంఘనపై.. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 194 ఫిర్యాదు లు అందగా.. అందులో 193 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వివిధ ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా విడుదల అయిన ఫిర్యాదుల పరిష్కార నివేదిక మేరకు ఇప్పటి వరకు మొత్తం 194 ఫిర్యాదులు అందగా.. అందులో 193 ఫిర్యాదులకు పరిష్కారం చేయడం జరిగిందని చెప్పారు

## మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏర్పాట్లను పరిశీలన



వేంపల్లె మేజర్‌న్యూస్: ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కడప, రాజంపేట పార్లమెంటు రీజనల్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ ప్రోగ్రాం ఆర్గనైజర్ తలశీల రఘురామ్ లు పరిశీలించారు. ఆదివారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్, తదితర ప్రాంతాల్లో వారు పర్యవేక్షణ చేసి ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27 న ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమై కమలాపురం నియోజకవర్గం మీదుగా ప్రొద్దుటూరుకు చేరుకుంటుందని..అనంతరం అక్కడ బహిరంగ సభ జరగనుందన్నారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ తదితర వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఏంటో చూపిస్తా

# అవకాశం ఇవ్వండి

2 లో



- పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి వచ్చా
- నిరుద్యోగం లేకుండా చేస్తా
- కంపెనీలు ఏర్పాటుకి కృషి
- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దరమే లక్ష్యం
- ప్రతి గడప నా కుటుంబమే
- తంబళ్లపల్లి లో దూసుకెళ్తున్న జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రతి గడప తన కుటుంబమేనని, తాను పుట్టిన నియోజకవర్గ ఇన్నేళ్లయిన అభివృద్ధికి నోచుకోకుండా అలాగే అలాగే ఉందని, అందుకే పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు, తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిచ్చేందుకు రాజకీయాల్లో అడుగు పెట్టానని, తంబళ్ల పల్లి ప్రజల ఆశీస్సుల తో రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో తెలిసేలా తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి తెలియజేశారు.

## చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన

# రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పాల లక్ష్మీ ప్రసన్నను ఫోన్ ద్వారా పరామర్శించిన చంద్రబాబు
- లక్ష్మీప్రసన్న జీవితంలో స్థిరపడే వరకు టీడీపీ బాధ్యత తీసుకుంటుందని చంద్రబాబు భరోసా
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల
- బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు
- జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్

రాజంపేట మేజర్‌న్యూస్: ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కార్మికుడు పాల సుబ్బారావు, ఆయన భార్య పాల పద్మ, కూతురు పాల వినయ ఆత్మహత్య చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వారి కుమార్తె లక్ష్మీ ప్రసన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటన నాకు చాలా బాధను కలిగించిందని వారిపేరుతో ఉన్న 3 ఎకరాల భూమిని ఒంటిమిట్ట రెవిన్యూ అధికారులు ఆన్లైన్ లో ఇతరుల పేరుతో మార్చారని అప్పుల బాధతో సదరు భూమిని అమ్ముకోవాలని ప్రయత్నిస్తే కుదరలేదని దానితో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు సూయిసైడ్ నోట్



రాసినట్టు తెలిసిందన్నారు. ఇదే నిజమైతే ఒకరి పేరుతో ఉన్న భూమిని లంచం తీసుకొని ఇంకొకరి పేరుతో మార్చి ముగ్గురి మరణానికి కారణమైన రెవిన్యూ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే రెవెన్యూ అధికారులు 2017 లోనే ఈ భూమి రికార్డుల్లో వారి పేరు లేదని వాంగ్మూలం ఇచ్చారని కానీ 2018-19లో పలుమార్లు రైతు బందు కూడా వారి అకౌంట్లో పడిందని 2017 లోనే

మిగతా 5 లో

## పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆదివారం ఎస్సై తిప్పేస్వామి ఎన్నికల విధుల్లో భాగంగా ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు. వచ్చే వాహనాలను అపి క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు. ముఖ్యంగా కార్లు ఆపి ఎక్కడ నుండి వస్తున్నారు ఎందుకు వస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాహనాలలో ప్రయాణించేవారు 50 వేలకు మించి నగదు, మద్యం లాంటివి తరలించ కూడదని సూచించారు. అలా ఎవరైనా తరలించాలంటే వాటికి సంబంధించిన అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగాధరించాలని, వాహనానికి సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని, లేని యెడల వారు శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
25 సోమవారం, మార్చి 2024

మొదటిపేజీ తరువాయి

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తా

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలో నిన్న మొన్నటి వరకు మనోడు అనేక దేశాలలో వ్యాపారాలు చేస్తూ గొప్పగా ఎదిగారని ప్రజలు చెప్పుకునేవారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లోటిడిపి అభ్యర్థిగా తంబళ్లపల్లి నియోజవర్గం నుండి దాసరపల్లి జయచంద్రారెడ్డి పోటీ చేస్తున్నడంతో ఒక్కసారిగా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. టికెట్ ప్రకటించిన రోజు నుండి నియోజకవర్గంలో అన్ని గడప లు తొక్కుతూ ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, మీ ఇంటి బిడ్డగా అండగా ఉంటానని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రాజకీయ రణ రంగంలో మొదటిసారి పోటీ చేస్తున్నా, పుట్టిన గడ్డ కి సేవ చేసే అదృష్టం అడుగు దూరం ఉండడంతో ప్రజల మనసులను గెలుచుకొని విజయం సాధించి నియోజకవర్గంలో అందరివాడిగా తెచ్చుకునేందుకు గట్టిగానే కష్టపడుతున్నారు. గడచిన 20 రోజుల నుండి తంబళ్ళపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోనూ టిడిపికి అనుకూల పవనాలు వీస్తున్నాయంటే అది జయచంద్రారెడ్డి పట్టుదలకు నిదర్శనంగా కనబడుతోంది. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డికి ఒక్క అవకాశం ఇద్దామని ప్రజలు చర్చించుకుంటున్నట్లు నియోజకవర్గం లో పరిస్థితి కనబడుతుంది. తనను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి పై తన విజన్ ను తెలియజేస్తూ , నియోజకవర్గంలోని నిరుద్యోగం, సమస్యలు, రాబోయే కాలంలో తాను చేపట్టే పనుల గురించి స్పష్టంగా ప్రజలకు వివరిస్తూ జయచంద్ర రెడ్డి ప్రచారంలో జోరు కొనసాగిస్తున్నారు. మొత్తానికి వైసీపీ నుండి బలమైన ప్రత్యర్థి దీటుగా మొదటిసారి పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి జోరు కొనసాగిస్తున్నారు.

## రైతు బిడ్డనే, అభివృద్ధి చేసి చూపిస్తా!

తాను తంబళ్లపల్లి నియోజకవర్గంలోనిములకలచెరువు మండలంలోని కదిరినాథుని కోట గ్రామానికి చెందిన రైతు దాసరిపల్లి నారాయణ రెడ్డి కుమారుడు నని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి బాధా తనకు తెలుసునని, ప్రతి మండలంలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని,ప్రపంచంలోని ఎనిమిది దేశాలలో వ్యాపారాలు కొనసాగిస్తూ అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నామని, ఇన్ని రోజులకు తనకు పుట్టిన గడ్డ కు సేవ చేసే అదృష్టం లభించిందని, కావున ప్రతి ఒక్కరు తమ బిడ్డగా భావించి తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుల సేవ చేస్తానని, తంబళ్లపల్లెలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి తెలియజేశారు.

## నిరుద్యోగం పై ప్రత్యేక ప్రణాళిక

తంబళ్లపల్లి నియోజకవర్గం లో నిరుద్యోగంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం



చేశానని, అవకాశం కల్పిస్తే చంద్రబాబు ఆశీస్సులతో నియోజకవర్గంలోని పరిశ్రమలు ఏర్పాటు చేసి, చదువుకున్న ఏ ఒక్కరు ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనిచేసే ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోనే పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తామని ఆయన నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నారు. తాను అనేక దేశాలలో వ్యాపారాలు కొనసాగిస్తున్న పుట్టిన గడ్డకు సేవ చేసుకుంటేనే తనకు నిజమైన విజయం దక్కుతుందని, తన జీవితంలో ఎంత సంపాదించినా, ఎంత గొప్ప గౌరవం పొందినా, రాబోయే ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలు ఇచ్చే గౌరవం కోసం సేవకునిగా పనిచేస్తానని, ఆ గౌరవాన్ని జీవితాంతం నిలబెట్టుకుంటానని ఆయన తెలియజేశారు.

## బలమైన వైసీపీ, పక్కా వ్యూహం తో టీడీపీ

తంబళ్లపల్లె నియోజకవర్గం లో వైసిపి అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గత ఎన్నికల్లో విజయం సాధించి మరోమారు రంగంలో ఉన్నారు. రాజకీయంగా బలమైన పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనేందుకు మొదటిసారి పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి దాసరపల్లి జయచంద్రా రెడ్డి పక్కా వ్యూహంతో ప్రజలనే నమ్ముకుని ముందుకు వెళ్తున్నారు. రాజకీయంగా కాకుండా తాను గెలిస్తే నియోజకవర్గం లో చేసే అభివృద్ధి పనులను, ఇన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను వివరిస్తూ, భవిష్యత్తులో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎలా ఉంటుందో ప్రజలకు తెలియజేస్తూ మంచి స్పందన తీసుకొచ్చినారు. మొత్తానికి కొత్త అభ్యర్థి అనుకుంటే నియోజకవర్గంలోని చాలామంది మనుషుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తూ , ఈయన వస్తే నియోజకవర్గం లో సమస్యలు తీరుతాయనే నమ్మకాన్ని టిడిపి అభ్యర్థి కల్పిస్తూ ముందుకు వెళ్తుండడంతో తంబళ్ళపల్లి నియోజకవర్గంలో టిడిపికి అనుకూల పవనాలు ఇస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# వైసీపీలో చేరిన తెలుగుదేశం కార్యకర్తలు



చిట్వేలు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉదయం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులురెడ్డి గారి సహకారంతో పోలోపల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు లిప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు గారులి గారి సమక్షంలో టిడిపి నుండి వైఎస్సార్సీపీ లో చేరడం జరిగింది ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అందుకు నిదర్శనం ఈరోజు చేరిక అని ఆయన తెలియజేశారు చిట్వేలి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్సిపి ని బలోపేతం చేయడం తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ పిలిపించుకోవడం ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల వైస్ ఎంపీపీ ధ్వజరెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీశెట్టి వెంకటరమణ,సర్పంచ్ మహేష్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, దేవరాజు,విక్రమ్,రమణారెడ్డి, మరియు పార్టీలో చేరినవారు కొండూరు గోవర్ధన్ రాజుచెంగరాజు మాధవరాజు కొండూరు యానాది రాజు, చంగరాజు మధుసూదన్ రాజు, పందెటి క్రిష్టం రాజు, కొండూరు మనోజ్ రాజు, అరిటి పాముల సాయి, కొండూరు నరేష్ కొండూరు సుబ్బరాజు, నందిమండలం ప్రవీణ్ కుమార్, కొండూరు ఈశ్వర్ రాజు, నందిమండలం నారాయణ రాజు, చంగరాజు బాలచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ఇఫ్తార్ విందుకు హాజరైన నిసార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ నందు ఫ్రూట్ వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మదనపల్లి వైఎస్ఆర్సిపి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల అందజేసి పారదర్శవంతమైన పాలన అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు తనకు మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని,తన గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ఫ్రూట్ వెండర్స్ సంక్షేమానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింక వెంకటాచలపతి,కౌన్సిలర్ బి.ఏ.ఖాజా,అసోసియేషన్ సభ్యులు రఫీ వహీద్ మరియు పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్ట్

నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్:నాటు సారా అక్రమంగా విక్రయిస్తున్న మహిళను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నిందితురాలి అరెస్టుకు సంబంధించి ఎస్సై లోకేష్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముస్తూరు పంచాయతీ, దిగువ పల్లెకు చెందిన భూదేవి (38) అక్రమంగా నాటు సారా తీసుకువచ్చి గ్రామస్తులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు సిబ్బందితో వెళ్లి, భూదేవి ఇంట్లో సోదాలు జరపగా 30 లీటర్లు అమ్మకానికి నాటు సారా సిద్ధంగా ఉండడం గుర్తించి సీజ్ చేశామన్నారు. అనంతరం మహిళను పోలీస్ స్టేషన్కు తరలించి విచారణ అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు

# షాజహాన్ బాషా గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు పనిచేయాలి

- జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గం టిడిపి-జనసేన - బిజెపి పార్టీలో ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు పనిచేయాలని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ పిలుపునిచ్చారు. ఆదివారం శివరాం రాయల్ ఆహ్వానం మేరకు టీచర్స్ కాలనీలోని ఆయన స్వగృహానికి షాజహాన్ బాషా విచ్చేశారు. ఇందులో భాగంగా షాజహాన్ బాషాకు జంగాల శివరాం రాయల్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివరాం రాయల్ మాట్లా డుతూ గతంలో మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. పిలిస్తే పలికే మనస్తత్వం కలిగిన నాయకుడు షాజహాన్ బాషా అన్నారు. అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆయన గెలుపునకు మనందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం షాజహాన్ బాషా మాట్లా డుతూ జంగాల శివరాం రాయల్ జనసేన పార్టీలో ఎంతో క్రియా శీలకంగా పనిచేశారన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,యాలగిరి దొరస్వామి నాయుడు, ఎస్.ఏ.మస్తాన్,పఠాన్ ఖాదర్ ఖాన్,జీవి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),బండి అమర తదితరులు పాల్గొన్నారు.

# నందనూరు పల్లెలో నగేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు ప్రజలు తనను పోటీ చేయాలని సర్వేల ద్వారా కోరుకున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నంగనూరుపల్లి గ్రామం నుండి నగేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు తెలుగు దేశం పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు టికెట్ రావడానికి ప్రొద్దు టూరు ప్రజలు కారణమని, ప్రజా మద్దతు తనకే వుందన్నారు. ప్రొద్దు టూరు ఎమ్మెల్యే అరాచకాలు యెక్కువ అయ్యాయని, వీటికి పరిష్కారం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అరాచకాలు ఎక్కువయ్యాయని, అందుకోసమే తాను పోటీ చేస్చున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాపురం గురివిరెడ్డి, చౌటపల్లి లక్ష్మి రెడ్డి, బాలుడు, సోములవారిపల్లి సాంబ శివుడు, స్థానిక టిడిపి నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు కు ఘనంగా సన్మానం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ విజయవాడ ఉండవల్లి లో చంద్రబాబు నాయుడు స్వగృహంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి. విఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో మన ప్రజా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ మరియు ఉపాధ్యక్షులు బిటెక్ భాష కలిసి చంద్రబాబునాయుడు ఘనంగా సన్మా నించారు. ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ అధికారం వచ్చిన వెంటనే టిడిపి కార్యకర్తలకు సముచిత స్థానం ఇవ్వాలని అలాగే నామినేటెడ్ పదవు లను వెంటనే ప్రకటించాలని మైనార్టీలకు మైనార్టీల హక్కులకు భంగం వాటిల్లకుండా భరోసా కల్పించాలని వినతి పత్రం అందించడం జరిగింది

## వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ఓడిద్దాం.. షాజహాన్ బాష



మదనపల్లె మేజర్‌న్యూస్:వైసీపీ అవలింబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓడిద్దామని మదనపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాష కోరారు. ఆదివారం క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లతో మదనపల్లి లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన షాజహాన్ బాష మాట్లాడుతూ.. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు, వారి అవినీతి అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అరాచకాలు, సహజ వనరుల దోపిడీపై గళం విప్పి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించా లని సూచించారు. రాబోయేది మన ప్రభుత్వం అని ధైర్యం చెప్పాలన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేసి వారి ఆదరాభి మానాలు పొందాలని హితోపదేశం చేశారు. ప్రతి రోజు ప్రజాక్షేత్రం లోకి దూసుకెళ్లి ప్రత్యర్థుల అసమర్థతపై ప్రజలకు వివరించి ఘన విజయం సాధించడానికి సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు ఆర్ జే వెంకటేష్, శ్రీరామ్ చిన్నబాబు, యాదగిరి దొరస్వామి నాయుడు, దారం అనిత, జంగాల శివరాం, మేడిపల్లి శంకర తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట అసెంబ్లీ సీటు జనసేన పార్టీకి కేటాయించాలి



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేట అసెంబ్లీ సీటును జనసేన పార్టీకి కేటాయించాలని జనసేన సైనికులు కోరారు. ఆదివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల సీమకే తలమానికమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ సీటును జనసేన పార్టీకి కేటాయించాలని నియోజకవర్గ జనసైనికులు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి విన్నవించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి రాజంపేటలో పార్టీ తరపున అనేక సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో అత్యంత చైతన్యవంతమైన నియోజక వర్గంగా పేరుగాంచిన రాజంపేట ను జనసేనకు కేటాయిస్తే రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మీకు కానుకగా అందజేస్తామని అభ్యర్థించారు. జనసేన పార్టీకి అత్యంత ఓటు బ్యాంకు కలిగిన నియోజకవర్గం కూడా రాజంపేటేనని, ఇక్కడ అన్ని వర్గాల వారు జనసేన పార్టీని ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా మీకు విన్నవించు కుంటున్నామని ఈ ఎన్నికల్లో రాజంపేటలో జనసేన పార్టీ ఎగరవేయడం ఖాయమని గుర్తు చేస్తున్నామని మా అభ్యర్థనను మీ దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలాటం హరికృష్ణ, కత్తి సుబ్బారాయుడు, ఆకుల చలపతి, గురివిగారివాసు, ఇడిమడకల సాయి శ్రీనివాస్, ప్రశాంత్ భారతాల, పలుకూరి శంకర్, బండ్ల రాజేష్, నంద్యాల హరి, ఏనుగుల మల్లి, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, పూలమురళి, నామాల శంకర, కోలాటం నరసింహ, రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## 30న వెల్లాలలో తలనీలాల వేలంపాట

రాజుపాళెం, మేజర్‌న్యూస్:పురాతన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి పుణ్యక్షేత్రంలో ఈనెల30న శనివారం మధ్యాహ్నం నుంచి తలనీలాల వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే పటాదారులు లక్ష రూపాయలు ధరావత్తు నగదు రూపంలో చెల్లించా లన్నారు. ఈ ఆలయానికి సంబంధించి భక్తులు సమర్పించిన తల నీలాలను ప్రోగు చేసుకునేందుకు హెచ్చుపాటదారునికి ఏడాది పాటు హక్కు కలిగి ఉంటారు అన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చుపాట దారుడు1/2 వంతున దేవస్థానానికి పైకం చెల్లించాలన్నారు. అట్లు చెల్లించని వేలంపాట దారుని ధరావత్తు పైకమును జమ చేసుకొని తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు

## సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన తులసి రెడ్డి



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో నివాసం ఉంటున్న పాల. సుబ్బారావు, పాల .పద్మావతి , పాల. వినయ అనే ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు తులసి రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. మృతుడు సుబ్బారావు తల్లిని, పెద్ద కుమార్తె లక్ష్మీ ప్రసన్నను తన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా తమ పార్టీ తోడుగా ఉంటుందని ఆ ధైర్య పడవద్దని పార్టీ తరపునుంచి ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలియజేశాడు. అదేవిధంగా ఆయన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు, తాసిల్దార్ తో ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకుని సుబ్బారావు కుటుంబానికి జరిగిన అన్యాయానికి గల కారకులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు సోమిశెట్టి. మనోహర్ బాబు, శ్రీరాములు, సత్తార్, చంద్రశేఖర్ రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి, నజీర్, సుబ్బ రాయుడు, అమర్, రాజా, వినయ్ తదితరులు ఉన్నారు.

## అటవీ ప్రాంతంలోని బేస్ క్యాంపులను పరిశీలించిన ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ



సిద్దవటం, మేజర్‌న్యూస్: సిద్దోటం మండలం అటవీ ప్రాంతంలోని రోల్ల పోటు బేస్ క్యాంపును అలాగే పంచలింగాల వద్ద సీసీ కెమెరాలను ఆదివారం ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి సి సి ఎఫ్ రామకృష్ణ డీఎఫ్ఓ నాగార్జున్ రెడ్డి లో ఆదివారం పరిశీలించారు. అలాగే అడవిలోని ఎర్రచందనం మొక్కలను పరిశీలించి అటవీ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు అటవీ సిబ్బంది దీపిక హైమావతి పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



బద్వేలు మేజర్‌న్యూస్:ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా బద్వేలు టీబీ యూనిట్ నందు ఆదివారం ఎం ఓ టి సి డాక్టర్ జోష్న ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటవీధి యుపిహెచ్చి డాక్టర్ సౌమ్య, సురేంద్ర నగర్ యూపీహెచ్చి డాక్టర్ శ్రీనివాసులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రవతి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, టీబీ సూపర్వైజర్ నరసింహ ప్రసాద్, ఎస్ టి ఎల్ ఎస్ బ్రహ్మారెడ్డి, ఎస్ టి ఎస్ భారతి, టీబీహెచ్వి లక్ష్మీదేవి మరియు తొట్టి గారి పల్లి పిహెచ్చి, కోటవీధి, సురేంద్ర నగర్, గాంధీనగర్ యుపిఎస్సి ల సంబంధించిన ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలు - నివారణ-చికిత్స మరియు ప్రత్యక్ష పర్యవేక్షణ చికిత్స విధానం గురించి 2025 వ సంవత్సరానికి టీబీ నిర్మూలన గురించి డాక్టర్ జోష్న వివరించడం జరిగింది టీబీ నిర్మూలనలో సమాజాన్ని భాగం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. టీబీ నిర్మూలనలో భాగస్వామ్యం వహించేందుకు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అనంతరం ర్యాలీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కిందపడి యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: పట్టణం లోని సిద్దేశ్వర సినిమా థియేటర్ సమీపం ప్రధాన రహదారి లో ఆదివారం ఆర్టీసీ బస్సు కిందపడి యువకుడు మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి కడప నుంచి తిరుపతి వైపు మోటార్ బైకులో అభిరామ్ (23) అన్న యువకుడు వెళుతుండగా రైల్వే కోడూరు పట్టణంలోని లక్ష్మీ ప్యారడైజ్ సినిమా హాలు వద్దకు రాగానే రైల్వే కోడూరు పట్టణంలోని ధర్మాపురం కు చెందిన వెంకటేష్ అనే యువకుడు అభి రామును ఆపి లిఫ్ట్ అడిగాడు ఇద్దరూ మోటార్ సైకిల్ పై వెళుతుండగా వీరికి ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్టే చేసి వెళుతున్న సమయంలో అదే సమయానికి తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు (కడప డిపో) చెందిన బస్సు వస్తుండగా మోటార్ సైకిల్ ప్రమాదవశాస్తు బస్సు కింద పడ్డారని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో అభిరామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ లో వెనక కూర్చున్న వెంకటేష్ కి తీవ్ర గాయాలు అయ్యాయి మృతుడు స్వగ్రామం నెల్లూరు జిల్లా రాపూరు మండలం మలలగుంట గ్రామం అని పోలీసులు గుర్తించారు. రైల్వే కోడూరులో కొన్ని సంవత్సరాలుగా తోట కం సెక్షన్ లో పనిచేస్తున్నాడని సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు సిఐ టి బాబు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవాన్ని శవ పరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వెంకటేశును చికిత్స నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు..

## ఆత్మ హత్యలకు కారణమైన రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి. మునిశేఖర్ రెడ్డి**



మైదుకూరు మేజర్‌న్యూస్: కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో బాల సుబ్బారావు పాల పద్మావతి ఆత్మ హత్యలు చూస్తుంటే ఈ రాష్ట్రంలో సామాన్య పేద ప్రజల భూములు రాబోయే రోజులలో వైసీపీ నాయకులు సెంటు భూమి కూడా మిగలకుండా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కు అయ్యి భూ ఆక్రమణకు పాల్పడుతారు ఏమో అని ప్రజలకు సందేహాలు కలుగుతున్నాయి. సుబ్బారావు తండ్రి చలపతి పేరుతో ఉన్న భూమి తండ్రి మరణాంతరం కుమారునికి చెందక వైసీపీ నాయకులకు ఎలా చెందును. రెవెన్యూ అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారా. ఈ ఆత్మహత్యలకు కారణమైన రెవెన్యూ అధికారుల పైన వైసిపి నాయకులపైన వెంటనే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలి. అలాగే బాధితులకు కోటి రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలి. ప్రజలారా ఇకనైనా మేలుకొని ఈ దుర్మార్గపు పాలనను చరమగీతం పాడాలని కోరుతున్నాను. అని తెలపడం జరిగింది.

## 28 నుండి పాలిసెట్, ఏపి ఆర్ జెసి ప్రవేశాలకు ఉచిత శిక్షణ కరపత్రాలు విడుదల



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం వారి సహకారం తో, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో 10 వ తరగతి పరీక్షలు రాసి ఉన్నత చదువుల కొరకు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు పాలిసెట్, ఏపి ఆర్ జేసీ ప్రవేశాలకు గత 14 సంవత్సరాలు గా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఎస్ వి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, శ్రీదేవి, సుబ్బిరెడ్డి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు విడుదల చేశారు. కావున ఆసక్తి గల గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీ అంకాలమ్మ దేవతకు ఎమ్మెల్యే రవిరెడ్డి ప్రత్యేక పూజలు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: రానున్న 2024 ఎన్నికల్లో తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్య మంత్రి కావాలని కోరుతూ మండల పరిధిలోని మామిళ్ళ పల్లె దగ్గర ఉన్న శ్రీ అంకాలమ్మ దేవాలయంలో ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు మామిళ్ళ పల్లె, బలిజపల్లె, నాన్నేరు పల్లె ప్రాంతాల్లో ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకోసం పని చేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనలోనే ప్రజలకు మరింత లబ్ది చేకూరుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ ముఖ్య మంత్రి కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 16 వార్డు కార్పొరేటర్ లక్ష్మీ దేవి, ఇన్‌చార్జి నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సోమన్న నారాయణ రెడ్డి, బలిజపల్లి శివ, మామిళ్ళ పల్లె సుబ్బరామయ్య, నాన్నేరు పల్లె గయుబు సాహెబ్, బూతు కన్వీనర్లు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో యువకులు, మహిళలు చేరిక



కడప అర్బన్, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రవీంద్ర నగర్‌లో దాదాపు 100 మంది యువకులు, మహిళలు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, పోలిట్‌బ్యూరో సభ్యుడు, ఆర్ శ్రీనివాసులు రెడ్డిల సమక్షంలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అభివృద్ధి పై చిత్త శుద్ధి లేదన్నారు తమ పార్టీ అధికారంలోకి వచ్చిన 6 నెలల లోపు నగరంలో పెండింగ్ లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు కడప ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా చేయడమే తమ లక్ష్యమని చెప్పారు ఎమ్మెల్యేగా తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ జిలానీ బాషా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిల కుంట్ల శ్రీనివాసులు, మహిళలు భాగ్య లక్ష్మి,భాను ప్రసాద్, అంజనమ్మ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో పాల్గొన్న సర్పంచ్ యనమలసుధాకర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని రంపాడు రోడ్డులో ఉన్న పోలేరమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. బలిజ కోట నుండి పోలేరమ్మ గుడి వరకు బండ్లతో ఊరేగింపుగా గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ జాతరకు ముఖ్యఅతిథిగా మేజర్ పంచాయతీ సర్పంచ్ యమల సుధాకర్ పాల్గొన్నారు. పోలేరమ్మ అమ్మవారి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపిలోకి పలువురు ముఖ్యనేతలు

### పార్టీ కండువా కప్పిన టిడిపి అధినేత



వేంపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ముఖ్యనేతలు వైఎస్సార్‌సీపీ నుండి టిడిపిలోకి చేరారు. వీరిని చంద్రబాబు సాదరాభిమానంగా ఆహ్వానం పలుకుతూ టిడిపి కండువా ధరించారు. వైఎస్సార్‌సీపీ నుండి టిడిపిలోకి చేరిన వారిలో వేంపల్లెకు చెందిన సీనియర్ నేత సింగారెడ్డి జయరామిరెడ్డి, అనుచరులు, చక్రాయపేట మాజీ జడ్పీటీసీ రాధాకృష్ణ, అనుచరులు తదితరులు ఉన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ ప్రాంతాభివృధికి ప్రత్యేక చొరవ, కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పార్టీలో చేరిన నేతలు అన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మైనార్టీ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గోటూరు నాగభూషణం, రామాంజనేయ రెడ్డి, షరీఫ్, పివి రమణ, రామసుబ్బారెడ్డి, తుపాకుల చంద్ర, ఎల్లయ్య, పురుషోత్తం రెడ్డి, వెంకటేష్, యాసిన్ తదితర టిడిపి శ్రేణులు చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

## వైకాపా నుండి మాజీ కౌన్సిలర్ టిడిపిలోకి చేరిక

### వైకాపా నుండి 30 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మున్సిపాలిటీ 15 వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ చెంచురామయ్య మైదుకూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నాయకులు బి.పి. వేంకట రమణారెడ్డి వారి అనుచర వర్గం ఎన్డీఏ కూటమి మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో ప్రొద్దుటూరు కార్యాలయంలో టిడిపికి చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, కటారి కృష్ణ, బీపీ సుధాకర్ రెడ్డి, బి.ఎన్. శ్రీనివాసులు, పుట్టా ప్రభాకర్, ధనపాల రవి, సుబ్బారెడ్డి, ముడియం ప్రసాదు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన అతికారి దినేష్



ఒంటిమిట్ట మేజర్ న్యూస్: ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో నివాసం ఉంటున్న పాల. సుబ్బారావు, తన భార్య, తన కుమార్తె ముగ్గురు భూ వివాదంపై సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారుల నుంచి అన్యాయం జరిగిన కారణంగా శనివారం ఆత్మహత్య చేసుకున్న నేపథ్యం లో ఆదివారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి. దినేష్ మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. మృతుల భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడు సుబ్బారావు తల్లిని, పెద్ద కుమార్తె లక్ష్మీ ప్రసన్నను తన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా తమ పార్టీ తోడుగా ఉంటుందని ఆ ధైర్య పడవద్దని ఆయన తెలియజేశాడు. ఈయన వెంట లోకల్ కార్యకర్తలు గంజి. సుబ్బరాయుడు స్థానికులు తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రైల్వే కోడూరు ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు కార్యకర్తలకు సూచించారు. ఆదివారం వైస్సార్సీపీ కార్యాలయం నందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉన్న ఎంపీటీసీలు,వార్డుమెంబర్లు ఆయా వార్డులో ఉన్న ముఖ్య నాయకలులతో సమావేశమై, రాబోయే ఎన్నికల్లో మరింత కష్టపడి ప్రతి ఇంటికి గడపకు వెళ్లి మనం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించాలని, నేను ఎమ్మెల్యే గా 4 సార్లు గెలిచినా గతంలో నియోజకవర్గానికి ఏ ముఖ్యమంత్రి సహకరించలేదనీ, మన ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గానికి సంబదించిన 1600కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఏకార్యకర్త అధైర్యపడొద్దని మీకు అన్నివిధాలా నేను అండగ ఉంటానని, మరి ముఖ్యంగా రాబోయే ఈ ఐదు సవంత్సరాల్లో కోడూరు రూపురేఖలు మార్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకొని ఉన్నాను అని, కావున ప్రతి ఒక్కరు ఈ 50రోజులు కస్టపడి మరల రాజంపేట పార్లమెంట్ అభ్యర్తిగా పీవీ మిథున్ రెడ్డిని, కోడూరు శాసనసభ అభ్యర్తిగా కొరముట్ల శ్రీనివాసులు అనే నన్ను అత్యధిక మెజారిటీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్, జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, ఉపసర్పంచ్ శివసాయి,సర్పంచ్ శివయ్య,ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్, ఆర్యవైశ్య సంగమ్ అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు,వైస్సార్సీపీ సినియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



పీలేరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్ రవాణాలో మొదటి స్థానంలో ఉంచారని టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా పట్టుబడిన కంటైనర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్,మెస్కిలన్ వంటిభయంకర మత్తు పదార్థాలు ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందన్నారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతితో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారన్నారు. ఇప్పుడు ఏకంగా డ్రైఈస్ట్‌తో కలిపి రూ.50 వేల కోట్లు విలువైన 25వేల కిలోల భయంకరమైన డ్రగ్స్ దొరకడం అందరిని ఆశ్చర్య పరచిందన్నారు. ఇన్నాళ్లు కల్తీ మద్యంతో ఇండ్లు, ఒళ్ళు, ప్రాణాలు నాశనం చేశారని, గంజాయి,డ్రగ్స్,కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని కేపిటల్ గా మారుస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా, నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి గేమింగ్ క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడని, తల్లితండ్రులకు కడుపు కోత మిగిలిస్తున్నాడని, షోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా తెలుగుదేశం పార్టీకి ఆ పాదించే కుట్ర చేస్తున్నారని అన్నారు. 16న కంటైనర్ దొరికితే 20 తేదీ వరకు సీబీఐ అధికారుల్ని నిలువరించారని ,డ్రగ్స్ వెనుక తాడేపల్లి హస్తముందని అందుకే వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారని, జగన్ రెడ్డికి సంబంధం లేకుండా ఎవరైనా ఇంత పెద్దమొత్తంలో డ్రగ్స్ వ్యాపారం చేసే అవకాశం లేదన్నారు. ఇప్పటికైనా సీబీఐ వారు దర్యాప్తు ముమ్మరం చేసి పూర్వాపరాలు పరిశీలించి ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ మాఫియా పై తగు చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి,మాజీ మండల అధ్యక్షులు అమరనాద రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి, పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి, గాజుల రవికుమార్, రమణారెడ్డి, శివారెడ్డి,పిలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి,పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్. ఖాదర్, పురుషోత్తం రెడ్డి, గాండ్ల విజయ్ కుమార్, హనీఫ్, ఖాదర్ & ముబారక్,రెడ్డి ముని, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృత ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ పరిధిలోని 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనకు జగన్ పాలనకు ప్రజలు బేరీజు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇల్లు లబ్ది పొంది ఉంటే తిరిగి జగన్మోహన్ రెడ్డికే అధికారాన్ని అప్పజెప్పాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని అన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా నేరుగా లబ్దిదారులకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ ప్రచారంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## విపశ్యన ధ్యాన కేంద్రాన్ని సందర్శించిన వైయస్ సునీత



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ ఎదురుగా 20 ఎకరాల సువిశాలమైన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విపశ్యన ధ్యాన కేంద్రాన్ని ఆదివారం డాక్టర్ వైయస్ సునీత రాజశేఖర్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపశ్యన అంటే శ్వాసపై ధ్యాస ఉంచడం అని అందువల్ల మన మనస్సు పై ఏకాగ్రత పెరిగి రోజువారి దైనందిన జీవితంలో ఎదురై ఆటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఒక మంచి మార్గంలో పయనించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా చాలామంది ధ్యానం అంటే ముసలి వారు చేసేదని అపోహపడుతుంటారని అన్నారు. ధ్యానం అనేది ఏ ఒక్క కులానికి మతానికి వయస్సు కు సంబంధించినది కాదని ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం వల్ల మనస్సు ను ప్రశాంతంగా ఉంచుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారని అందువల్ల అనారోగ్యానికి గురవుతూ చదువు మీద ఏకాగ్రత కోల్పోతున్నారని అటువంటి వారు విపశ్యన లో చేరి ఒత్తిడిని జయించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ కోర్స్ పది రోజుల వరకు ఉంటుందని ఎటువంటి ఫీజు ఉండదని వచ్చిన వారికి వసతి భోజనం ఉచితంగా ఇక్కడే ఏర్పాటు చేస్తారని తెలిపారు. ధ్యాన కేంద్రంలో చేరేందుకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.ధమ్మ. ఓఆర్జీ అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి

రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం సిబ్యాల గ్రామంలో అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామంలోని పరిస్థితులను తెలుసుకొని గ్రామస్థులకు చట్టంపై అవగాహన కల్పించి ఒక వ్యక్తిపై కేసు నమోదు అయితే జరిగే నష్టాలను వారికి వివరించి ఎలాంటి నేరాలకు పాల్పడరాదని సూచించారు.అతిగా మద్యానికి బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఎలాంటి గొడవలు పడకుండా కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తితే పోలీస్ వారిని సంప్రదించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించు కోవాల్సిందిగా గ్రామస్తులను కోరారు.

మొదటిపేజీ తరువాయి

# చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన రెవిన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

వాళ్ల పేర్లు వాళ్ల పేర్లు వాళ్ల పేరుమీద భూమి లేకుంటే 2018-19 లో రైతు బందు ఎలా పడిందని ఆయన ప్రశ్నించారు. ఈ మరణాలపైన పోలీస్ యంత్రాంగం సంపూర్ణ విచారణ చేసి కారకులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖలో గ్యాస్ ప్లాంట్లో విషవాయువు లీకై ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అప్పుడు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబాలకు భరోసా కల్పించిందని., అదేవిధంగా ఇప్పుడు కూడా వైసీపీ ప్రభుత్వం ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున 3 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాల సుబ్బారావు పెద్ద కుమార్తె పాల లక్ష్మీప్రసన్నతో ఫోన్ ద్వారా మాట్లాడి వారిని పమర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల జీవితంలో స్థిరపడే వరకు అండగా ఉంటుందని భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త అత్తిగారి దినేష్, బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, బిసి పాలకుల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ,



క్లస్టర్ ఇంచార్జిలు పుత్తా రామచంద్రయ్య, అద్దేపల్లి ప్రతాప్ రాజు, కొల్లి వెంకటరమణ నాయుడు, దారపునేని దశరథ రామానాయుడు, పసుపులేటి దుర్గాప్రవీణ్, బిసి పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఆలూరు వెంకటసుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు ఇంకా అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన గంగమ్మ తిరుణాల



సుండుపల్లి మేజర్‌న్యూస్: అమ్మలగన్న అమ్మ భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి, భవనైక పావని గంగమ్మ తల్లితిరుణాల అంగరంగ వైభవంగా పూసింది. సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని బండ కాడ ఈడికి పల్లెలో వెలిసిన శ్రీ గంగమ్మ శుక్రవారం రోజు శనివారం రోజు ప్రత్యేక పూజలు అందుకొని తిరణాల మహోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా భక్తాదులు చాందిని బండ్లు కట్టి రంగురంగుల విద్యుత్ దీపాలాలతో చక్క భజనలు చాందిని బండ్లు కట్టి, బోనాలు పట్టి మొక్కలు తీర్చుకున్నారు.

## అభద్రతా భావాన్ని తొలగించడానికే కవాతు



మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లెలో ఆదివారం సాయంత్రం కేంద్ర పారా మిలటరీ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్ నుండి శ్రీరాముల వీధి, బర్మా వీధి, సీటీఎం రోడ్, టౌన్ బ్యాంకు, వారపు సంత ఏరియాలలో డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో సీఐ యువరాజు ఎస్ఐ వెంకటసుబ్బయ్య స్టేషన్ సిబ్బందితో కలిసి కవాతు చేశాయి. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు కవాతు ప్రదర్శించినట్లు తెలిపారు. గొడవలు జరగకుండా కేంద్ర బలగాలు అప్రమత్తంగా ఉంటాయని ఎస్ఐ చెప్పారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి వీరనాగిరెడ్డి



వీరబల్లి,మేజర్‌న్యూస్: వీరబల్లి వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి మరియు గాలి విటి వీర నాగిరెడ్డి మరియు వీఆర్డిఎస్ చైర్మన్ సురేంద్ర రెడ్డి లు అన్నారు ఆదివారం వీరవల్లి బరోడా బ్యాంక్ సమీపంలో మెయిన్ రోడ్ లో ఉండే శ్రీ చౌడేశ్వరి దేవి హొటల్ ను ప్రారంభించడం ఈ హొటల్ పురం రాజేంద్ర పురం లక్ష్మి నరసమ్మ హొటల్లో నిర్వహించారు జరిగిందన్నారు కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్ర నాద రెడ్డి వీర నాగిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హొటల్లో పరిశుభ్రత ఎంతో ముఖ్యమని వారు తెలిపారు అనంతరం హొటల్ నిర్వాహకుడు రాజేంద్ర మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటుగా తక్కువ ధరలోనే రుచికరమైన ఆహారాన్ని అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గడికోట నాగూర్ రెడ్డి గుర్రప్ప గారి పల్లె సర్పంచి ఈశ్వరయ్య సుబ్బరామరాజు మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు మదన్ నాయుడు వీఆర్డిఎస్ సురేంద్ర రెడ్డి బిసి నాయకు లు రవిశంకర్ మాజీ సర్పంచ్ రఘునాథ రవి శంకరయ్య ఆదినారాయణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు



వీరబల్లి ,మేజర్‌న్యూస్ : మండలంలోని మట్లి గ్రామంలో వడ్డేపల్లి వెలసిన గంగమ్మ తల్లి జాతర ముగిసి రెండవ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు అమ్మవారు ప్రతి ఆదివారం ఒక ప్రత్యేక అలంకారంలో లో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు ప్రతివారం సంఖ్య పెరుగుతూనే ఉంది. దీంతో ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని అలయ ప్రధాన అర్చకులు చెల్లు ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు , ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం గూటికి చేరిన బెల్లె రెడ్డి ప్రసాద్, బెల్లె హారతి

## కురవంక నుండి 100 మంది పార్టీలో చేరిక

## సాదరంగా ఆహ్వానించిన ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లె రెడ్డి ప్రసాద్,కురువంక ఎంపిటిసి బెల్లె హారతిలు ఆదివారం తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. వారితో పాటు కురువంకలోని మరో 100 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరందరికీ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కురవంకలోని బెల్లె రెడ్డి ప్రసాద్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కప్పల శ్రీరాములు,వైసిపి వార్డు మెంబర్ నాగరాజు,రామకృష్ణ,సునీల్,విజయ్ కుమార్, గంగులయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, లోకేష్, కవితమ్మ, చెంగప్ప, రాయల్ గణి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా వైఎస్ఆర్సిపి విధానాలతో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుచరగణం చేసినా అరాచకాలు అంతా కాదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చక్కదిద్ద గల సమర్థత కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరేనన్నారు.టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లిను జిల్లాగా ప్రకటిస్తామని, పెద్దిరెడ్డి కుటుంబ కబంధ హస్తాల నుండి ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు.బెల్లె రెడ్డి ప్రసాద్ దంపతులు తెలుగుదేశం పార్టీ గెలుపును కృషి చేయాలని సూచించారు.భవిష్యత్తులో వారికి తగిన ప్రాధాన్యతనిస్తామన్నారు. అనంతరం బెల్లె రెడ్డి ప్రసాద్ దంపతులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి చేరడం ఆనందంగా ఉందన్నారు. షాజహాన్ బాషా మంచి మనసున్న వ్యక్తి అని, పాలనపై ఆయనకు పట్టు ఉందన్నారు.అధికార పార్టీలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.షాజహాన్ బాషా నేతృత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని,ఆయన గెలుపు కోసం శక్తివంతన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.కురబ కులస్తులకు చంద్రబాబు నాయుడు కేటాయింపులో తగిన ప్రాధాన్యత నిచ్చారని కొనియాడారు.తమతో పాటు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కురబ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగభూషణం, నాదెళ్ల విద్యాసాగర్, శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత,దారం ప్రసాద్,శ్రీరామ్ చినబాబు, ఆర్.జె.వెంకటేష్, ముసలికుంట నాగయ్య, ఎస్.ఏ. మ స్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్,చీకలబైల సర్పంచ్ ప్రభాకర్, పసుపులేటి మోహన్,పసుపులేటి వినోద్ కుమార్,నాగూర్ వలి, షంషీర్,దొరస్వామి నాయుడు, పూల మురళి, రామకృష్ణ, నీలకంఠ, కమలామర్రి కృష్ణ,ద్యాన్స్ రెడ్డెప్ప, దుబ్బిగాళ్ల భాస్కర్, జీవి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), పులి మహాలక్ష్మి,రెడ్డి,విజయమ్మ, నందిని పాల్గొన్నారు.

# మాలలకు రాజ్యాంగ బద్దంగా రావలసిన సంక్షేమ పథకాలకు కృషి



పీలేరు మేజర్ న్యూస్ : మాలమహానాడు పీలేరు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున అధ్యక్షతన భారత రత్న రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ " బాబా సాహెబ్ అంబేడ్కర్, మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ పి. వి. రావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం సమావేశానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, హాజరైయారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన అనేక సంక్షేమ పథకాలు రద్దుచేసి మాలల వల్లనే అధికారంలోకి వచ్చాము అనే సంగతి మరచి, మాలలపై అగ్రకులాలవారు చేయు అరాచక కులదాడులును అరికట్టే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంను నిర్వీర్యం చేసిన ప్రభుత్వాలకు మాల ప్రజాప్రతినిధులు, మాల రాజకీయ నాయకులు ఎదిరించి సాధించలేకపోవుట తీరని నష్టమని అన్నారు మాలమహానాడు సీనియర్ నాయకులు కె, గట్టప్ప మాట్లాడుతూ ఎంత ఎక్కువ కాలం బ్రతికామన్నది కాదు.ఎంతగొప్పగా జాతికి ఉపయోగపడే విదంగా బ్రతికామన్నది ముఖ్యం మాల నాయకులు అగ్ర మనువాద నాయకులకు బానిసలుగా వున్నంత వరకు రాజ్యాధికారం ఎప్పటికి రాదని ఆ బానిసత్వమనే చెంచాగిరిని వదలేసి రాజ్యాధికారం వైపు బాటలు వేయాలని పిలుపునిచ్చారు తదుపరి పీలేరు మండల మాలమహానాడు నూతన కమిటీ మండల అధ్యక్షులుగా గుండ్లురూ రవీంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా బద్దె భాను ప్రకాష్, మండల గౌరవ అధ్యక్షులుగా మల్లేపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా గుర్రం లోకనాథం,జెట్టి రాజశేఖర్, కార్యదర్శిగా టంగుటూరి శేషాద్రి, ప్రచార కార్యదర్శిగా టంగుటూరి ప్రభు తేజ, సహాయ కార్యదర్సులుగా దప్పేపల్లి ఆనంద్,గుండ్లూరి నాగేంద్ర,డి.వి. రమణ, కోశాదికారిగా కె, చిరంజీవి, అధికార ప్రతినిధులుగా తుమ్మల రవి కుమార్, మద్దెల హరి బాబు, కార్యవర్గ సభ్యులుగా జి, రెడ్డెప్ప, కె, రాజన్న, యస్, గణేష్, జి, గంగయ్య, ఎ, రెడ్డెప్ప, ఎకగ్రీవంగా ఎన్నికైయారు.

# వైభవంగా గంగమ్మ తల్లి పొంగు పాళ్ళు





పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయితీ ఏ.చెన్నమాంబపురం అగ్రహారంలో గంగమ్మ తల్లి పొంగుపాళ్ళు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ గంగాలమ్మ వార్షికోత్సవం సందర్భంగా సత్యమ్మ గంగాలమ్మకు అభిషేకములు, గణపతి పూజ, హెూమములు, పొంగుపాళ్లు మహిళలు ప్రత్యేకంగా పొంగు పాళ్ళ ను తయారుచేసి అమ్మవారి అర్పించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గంగమ్మ తల్లి చల్లని చూపులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగిస్తున్నామని, ప్రతి ఏడాది వైభవంగా గంగమ్మ తల్లి వేడుకలకు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు. అనంతసముద్రం పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు చూపించినా ఉండేలా గంగమ్మ తల్లి కరుణ చూపుతుందని తమ విశ్వాసమని వారు తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వ భూదాహానికి ముగ్గురు బలి

## ఇది ఆత్మహత్యలు కావు.ఇది ప్రభుత్వ హత్య

## హత్యకు కారణం స్థానిక వైసిపి నాయకులే

## అధికారులను సస్పెండ్ చేయాలి-పోతు గుంట



రాజంపేట మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ భూదాహానికి ముగ్గురు బలి అయ్యారని, ఇవి ఆత్మహత్యలు కావు ప్రభుత్వ హత్యలని, స్థానిక వైసీపీ నాయకులు అధికారులే కారణమని గుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం సుబ్బారావు కుటుంబాన్ని బిజెపి బృందం ఇంటికి వెళ్లి పరామర్శించి అనంతరం ఒంటిమిట్టలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామంలో సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందేనన్నారు. ఇది కేవలం ప్రభుత్వ హత్యగానే భావించాలని దీనికి బాధ్యులైన రెవెన్యూ అధికారులు అందరి పైన కఠిన చర్యలు తీసుకోవాలి అని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు. సుబ్బారావు గారు 8 సంవత్సరాల క్రితం మూడు ఎకరాల భూమి కొని తన పేరు మీద ఉన్న భూమిని స్థానిక వైసీపీ నేత అనుచరులుగా చెప్పుకుంటున్న కట్టా శ్రావణి పేరుతో ఆ భూమిని పాస్ బుక్ లో పేరు మార్పించుకొని వైసీపీ నాయకుల భూదందాకు బలైపోయిన కుటుంబం. గత అనేక రోజులుగా సుబ్బారావు కుటుంబం ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న కూడా అధికారుల మీనమేషాలు లెక్కిస్తూ తన భూమిని తన పేరు మీద లేకుండా చేసిన కారణంగానే ఈరోజు ఆ కుటుంబం మొత్తం కూడా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది కాబట్టి దీనికి రెవెన్యూ అధికారులు స్థానిక వైసిపి నాయకుల పాత్ర దీంట్లో ఉంది అన్నారు. వీరందరినీ కూడా ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాల నుంచి తొలగించి వారికి కఠిన శిక్ష వేయడమే కాకుండా ఆ కుటుంబానికి సంబంధించిన ఒక అమ్మాయి, వారి తల్లి ఉన్నారు కాబట్టి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తోంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయి విచారణ జరపకుండానే వైసీపీ ప్రభుత్వానికి లొంగిపోయి పూర్తిగా కుటుంబ పెద్ద బాధ్యతగా చిత్రీకరించి ఈ కేసును పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ హత్యలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని కావున ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేసి దీంట్లో ఉన్న వారందరికీ శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా మేల్కోండి. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఇంకా మీరు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయడం చాలా సిగ్గుచేటైన విషయం కాబట్టి నిజాలను నిర్భయంగా బయటికి వెలికి తీసి దోషులైన వారందరి పైన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందని. అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, మండల ఉపాధ్యక్షులు దేరంగుల రామయ్య, బిజెపి నాయకులు సుబ్బరామయ్య, నాగరాజు, పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీని గద్దదించుదాం

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ





మదనపల్లె, మేజర్‌న్యూస్ : దేశంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ దేశానికి అన్ని విధాలుగా ఆదాయం సమకూరుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను,కార్మిక హక్కులను, కార్మిక చట్టాలను ధ్వంసం చేస్తున్న బిజెపిని దాని మిత్ర పక్షాలను,పరోక్షంగా మద్దతిస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో కార్మిక వర్గం చిత్తుగా ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.ఆదివారం రాయచోటి ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు పట్టణ కార్యదర్శిల సమావేశం సలీం బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చివేసి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తోందన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని చెప్పారని,10 సంవత్సరాలు అయినప్పటికీ ఈ రెండు విషయాల గురించి ప్రధాని ప్రస్తావించడం లేదని విమర్శించారు.రైతాంగాన్ని మోడీ సర్కారు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు .దేశంలో సంపద సృష్టిస్తున్న 50 కోట్ల మంది కార్మికులను ఆదుకునే చర్యలకు కేంద్ర పూనుకుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సలీం బాషా,వేణు గోపాల్ రెడ్డి,దేవా, నాగేశ్వరి,సికిందర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారపు ఆరాధన

బద్వేలు, మేజర్‌న్యూస్:స్థానిక సీఎస్ఐ సెయింట్ పాల్ పట్టణ ఆలయంలో మట్టల ఆదివారము ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆరాధనలో భాగంగా స్థానిక సంఘ కాపరి డీనరీ చైర్మన్ రెవ. యం.యఫ్.యస్.ఆనంద కుమార్ గురువుల వారు ఆరాధనను భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించారు. స్థానిక సంఘ కాపరి ప్రెస్బిటర్ రెవ. జి. డబ్ల్యూ. స్వరాజ్ జీవన్ బాబు గురువులు యూదుల రాజుగా యేసు క్రీస్తు ప్రభువు భూలోకపు రాజ్యస్థాపనను జ్ఞాపకముగా ఈ మట్టలాధివారమును సంతోషముతో రాజుల రాజుల కీర్తించుచు దావీదు కుమారునికి జయము అని సంఘమునకు బైబిల్ లోని సత్యాలను వివరముగా వివరించి కీర్తనలు పాడుతూ ఆ దావీదు కుమారుని కీర్తించారు. స్థానిక ఫాస్ట్రేట్ కమిటీ పరిపాలనా విభాగపు సెక్రటరీ గొడ్డేటి.ఎడ్వర్డ్, ట్రెజరర్ మూరతోటి సునీల్ కుమార్, యూత్ కౌన్సిల్ మెంబర్ జ్యోతి, సిరంగి దేవానందం,సుజాత, స్త్రీల విభాగపు ప్రెసిడెంట్ సరళ సలోమి ఆనంద్, సెక్రటరీ జి.ఆర్.జానకమ్మ, ఆలయ కోయర్ బృందం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జయచంద్రారెడ్డి గెలుపుకు సుడిగాలి ప్రచారం



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీలో ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని రెడ్డివారిపల్లి, నల్లతిమ్మిరెడ్డిగారిపల్లి, పెద్దతిమ్మి రెడ్డి గారిపల్లి,చిన్న రెడ్డివారిపల్లి లలో ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటా పంపిణితో పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలపై నిస్వార్థ సేవ చేస్తున్న దాసరిపల్లి జయచంద్ర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటే తంబళ్లపల్లె అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో టిడిపి నాయకులకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, మహిళా నాయకురాలు సిద్ధమ్మ, బిఎంఆర్ ( రెడ్డప్ప) కృష్ణమూర్తి, శివరాం, సోమశేఖర్, సాంబశివరెడ్డి, రాజారెడ్డి, రవి, కృష్ణారెడ్డి, ఆనంద్, వెంకటరమణ,విజయ్ కుమార్ నాయక్, జనసేన నాయకులు ముత్త భరత్, వెంకటరమణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకులను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతున్న పార్టీలు

**వాల్మీకి,బోయ శంఖారావసభలో నాయకుల తీర్మానం**



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బోయ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం సిఎస్ఐ కమ్యూనిటీ హాలులో ఆదివారం అన్ని రాజకీయ పార్టీలను హెచ్చరిస్తూ జేఏసీ ఛైర్మన్ పొదల నరసింహులు ఆధ్వర్యంలో శంఖారావసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలు నరసింహులు మాట్లాడుతూ మానవ సమాజ ఆవిర్భావం నుంచి ఆదివాసులుగా, బ్రిటీష్ కాలం నుంచీ స్వాతంత్ర్యం ఆవిర్భావం వరకు వాల్మీకిబోయలు గిరిజనులుగా కొనసాగారు. 1956లో నాటి స్వార్థ రాజకీయ పార్టీల అగ్రవర్ణాలు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకిబోయలను రెండు వర్గాలుగా విభజన చేసేశారు. 2004-14 పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుబ్రమణ్యం కమీషన్ వేసి అన్యాయం చేశారు. 2014లో రాష్ట్ర విభజన తరవాత సీఎం చంద్రబాబు వాల్మీకిబోయలపై సత్యపాల్ కమీషన్ వేసి,వారి నివేధికలతో అసెంబ్లీ తీర్మానం చేసినా వెనుక్కు వచ్చేసింది. చంద్రబాబు పట్టించుకోకపోగా,2019 ఎన్నికలలో ఓటమి చెందారు. అనంతరం కేంద్రం బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఏడాది కితం సీఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం చేసి,కేంద్రానికి పంపిచేసి చేతులు దులుపుకున్నారు. కేంద్రం పట్టించుకోలేదు. వైసీపీ మాయమాటలతో,కేంద్రంలో బీజేపీ రాజకీయ హైడ్రామా చేస్తోందని ఎద్దేవా చేశారు. రానున్న 2024ఎన్నికలలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్, వైసీపీ పార్టీలను నమ్ముకుని ఓటేస్తే వాల్మీకిబోయ జాతి మరో యాభై సంవత్సరాలు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. వాల్మీకి బోయలను మోసం చేస్తూ ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ఓట్లకోసం 2024 ఎన్నికలలో ప్రచారానికి వచ్చే రాజకీయ పార్టీలను అడ్డుకోవడమే కాకుండా,అవసరమైతే గ్రామాలలోని రానివ్వకుండా గ్రామస్థాయి వాల్మీకులలో చైతన్యం కల్పిస్తామని వాల్మీకి/బోయ జేఏసీ కో-ఛైర్మన్ ముత్తరాశి హరికృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాలలో శ్రీకారం చుట్టామని వెల్లడించారు. ఈ శంఖారావ సభలో వాల్మీకిబోయ జేఏసీ కమిటీ గౌరవాధ్యక్షులు సుదర్శన్‌బాబు,కో-ఛైర్మన్లు ముత్తరాశి హరికృష్ణ, మేకల విజయమోహన్ ,చీకల బైలు సర్పంచ్ ప్రభాకర్, మక్కినేని వేణుగోపాల్,కర్నూలు అర్జున్,జగదీష్,మహిళ నాయకులు భాగ్యమ్మ, గౌరమ్మ,నాగినేని గోవిందు,కులపెద్దలు నారాయణ,క్రిష్ణప్ప,బి.కొత్తకోట చావిడి కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసేలా ప్రతి ఒక్కరిలో చైతన్యం తేవాలి




మైదుకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఏడవ రోజు భూమయ్య పల్లెలో ఓటర్స్ అవగాహన కార్యక్రమాలు మరియు ర్యాలీలతో విజయవంతం ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సుభాన్ భాష మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంలో చివరి, ఏడవ రోజు కార్యక్రమంలో భాగంగా ఓటర్స్ అవగాహన కార్యక్రమాన్ని మైదుకూరు మున్సిపల్ పరిధిలోని భూమాయ పల్లె గ్రామం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఓటు అత్యంత విలువైనది, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకుడు ఓటును వేయటం బాధ్యతగా భావించాలన్నారు. వచ్చే ఎన్నికలలో అర్హులైన వారంతా ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ ప్రజాస్వామిక భారతదేశంలో ప్రతి పౌరునికి కుల మత లింగ వర్గ వర్ణ ప్రాంతీయ వివాదాలు లేకుండా ఓట్లు వినియోగించుకునే హక్కు ఉంది అని సమర్థవంతమైన నాయకుని ఎన్నుకోవడం దేశ భవిష్యత్తుకి ఆధారపడి ఉంటుందని రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా యువత తమ ఓటును హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ఏ గ్రామమైన రాష్ట్రమైనా దేశమైనా మంచి అభివృద్ధి సాధించాలంటే శక్తివంతమైన నాయకుడు ఎన్నుకున్నప్పుడే మన భవిష్యత్తుకు బంగారు పునాదులు వేయగలమని యువతకి తెలియజేశారు. మైదుకూరు పట్టణంలోని నెహ్రూ యువ కేంద్రానికి చెందిన శివశంకర్ సతీష్ వారి సేవా బృందము విద్యార్థులతో కలిసి ఓటర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఏడు రోజులపాటు క్యాంప్‌లో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ను ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే సుభాన్ సాహెబ్ గారిచేగారిచే అందజేశారు. కార్యక్రమ విజయవంతం అవ్వడానికి కారణమైన యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట రామి రెడ్డి గారికి డాక్టర్ రాజగోపాల్ రెడ్డి గారికి మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రెడ్డి గారికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాన్ సాహెబ్ గారికి అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లభ్యాపకులు రాధా రామ్ స్కిల్ ఆధ్యాపకులు కేశవ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్స్ అధ్యాపకులు,విద్యార్థుల సేవాగుణం

**చైతన్య ఆశ్రమానికి ఇన్వెర్టర్,బుక్ రాక్స్ వితరణ**



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ వారు మదనపల్లె పట్టణం దేవత నగర్ నందు గల చైతన్య బాలల అనాథ ఆశ్రమానికి ఆదివారం కరెంటు ఇన్వెర్టార్ మరియు బుక్ రాక్స్ ను అందజేసినట్లు క్లబ్ కో-ఆర్డినేటర్ షాహీద్ అహమ్మద్ తెలిపారు. ఇందులో భాగంగా అక్కడ ఉన్న అనాథ పిల్లలకు భోజనంను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్స్ కళాశాలలోని విద్యార్థులు మరియు అధ్యాపకులు బృందంగా ఏర్పడి రూ. 40వేలు సేకరించి ఈ ఆశ్రమానికి కరెంటు ఇన్వెర్టర్, బుక్ రాక్సను అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయి పిల్లలు, అయినవాళ్లు చూడక, నిరాదరణకు గురై, నిరాశ్రయులైన బాలలకు చేయూతనిస్తున్న ఈ చైతన్య బాలల అనాథ ఆశ్రమమానికి తమ వంతు సహాయంగా కళాశాల ఏం.ఎస్.ఆర్ క్లబ్ వారు డబ్బును సేకరించి ఈ సహాయాన్ని అందజేశామని ఆయన వెల్లడించారు.

# జగన్ ప్రభుత్వం మాఫియాలను పెంచి పోషిస్తుంది

**మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటిటౌన్, మేజర్‌న్యూస్: జగన్ డ్రగ్ మాఫియా, ఇతర మాఫియాలను పెంచి పోషిస్తున్నారని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం రోజు ఎస్.ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సమావేశంలో మాట్లాడుతూ టిడిపి హయంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఏపీని, జగన్ రెడ్డి... గంజాయి, డ్రగ్స్ రవాణాలో నెంబర్ వన్ స్థానానికి చేర్చాడు. విశాఖను స్టేట్ కాపిటల్ గా చేస్తానని చెప్పి, డ్రగ్ క్యాపిటల్‌గా మార్చాడు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ల ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడారని, రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల విఫలమైంది అని ఆరోపించారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ప్రతి ఇంటికి డ్రగ్స్ ను సరఫరా చేస్తారని రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మద్యంతోనే చాలామంది ఆసుపత్రిపాలై మృతి చెందుతుంటే ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ ఎక్కువ అయ్యాయ న్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ ఎన్నికల్లో బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు.







www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,

సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# క్షయ వ్యాధి ని అంతమొందిచగలం డాక్టర్ శ్రీధర్....




మదనపల్లి మేజర్‌న్యూస్:క్షయ వ్యాధిని అంతమొందించగలం.. అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆదివారం మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది మరియు టిబి విభాగం సిబ్బందితో డాక్టర్ ప్రతిజ్ఞ చేయించారు ..అనంతరం జనరల్ ఆసుపత్రి అత్యవసర విభాగం నుంచి స్థానిక బెంగళూరు బస్టాండ్ వరకు ర్యాలీ జరిగింది... ఈ సందర్భంగా డా.శ్రీదర్ , డా.లక్ష్మీ కళ , డా.సందీప్ మాట్లాడుతు.. టీబీ లక్షణాలని, దాని యొక్క నివారణ మార్గాలని ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియపరచి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. టీబీ వ్యాధి ని 1882 సంవత్సరంలో 24 మార్చ్ జర్మనీ దేశస్తులైన రాబర్ట్ కోచ్ మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసెస్ అనే క్రిమిద్వారా టీబీ వ్యాపిస్తుందని మొట్టమొదటగా గుర్థించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సూపర్ డినెంట్ ఆర్ విజయ జిల్లా ఆసుపత్రి లో పనిచేస్తున్న డాక్టర్ ల తో, నర్సింగ్ సిబ్బందితో " YES WE CAN END TB" అవును మనం టీబి ని అంతం చేయగలం "టీబిని ఓడించండి, దేశాన్ని గెలిపించండి" అని ప్రతిజ్ఞ చేపించారు.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, టిబి విభాగం సిబ్బంది ప్రభాకర్, దయాలన్, శాంతి, సుశీల, తరుణ్, ఏ.ఆర్.టి సిబ్బంది పురుషోత్తం , లీలా, భరత్, ఫార్మసీస్ట్ చంద్ర శేఖర్, సెక్యూరీటి సిబ్బంది, జనచేతన సిబ్బంది పాల్గొన్నారు

# టిబి పై పోరాటం అందరి బాధ్యత



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో బాగంగా ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా, టీబీ ని అంతం చేయగలం అంటూ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం కామనూరు నరసింహ పురం పెన్నా నగర్ లో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడమైనది. గత వారం రోజులు గా వివిధ రకాలు గా క్షయ వ్యాధి నిర్మూలన వారోత్సవాలలో అన్ని గ్రామాలలో క్షయ వ్యాధిని గురించి అవగాహన కల్పించుట జరిగినది.ప్రాణాలను హరించే క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి అని భారత దేశం లో దీర్ఘకాలిక రోగాల లో ప్రధాన మైనది క్షయ వ్యాధి.మైకోబాక్టీరియం ట్యూబర్ కులోసిస్ అనే సూక్ష్మ క్రిమి వలన ఈ వ్యాధి వస్తుంది. ప్రధానంగా శ్వాస కోశాన్ని దెబ్బ తీస్తుంది. డా.రాబర్ట్ కాక్ క్షయ వ్యాధి కారక క్రిమి ని 24మార్చి1882 లో గుర్తించి నారు.ఇందుకు గాను 1905 లో వైద్య శాస్త్రంలో నోబుల్ బహుమతి ప్రదానం చేసినారు .ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 24 ను ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం జరుపుకుంటున్నారు.క్షయ వ్యాధి రెండు రకాలుగా పల్మనరి ఎక్స్ట్రా పలమనరి గా గుర్తించారు.ఈ వ్యాధి లక్షణాలు బరువు తగ్గుట, రాత్రిపూట జ్వరం,మూడు వారల దగ్గు, ఆయాసం ఉండును .క్షయ జబ్బు గల వారు దగ్గినా తుమ్మినా ఉమ్మి పూసిన చీదిన గాలి ద్వార వేరే వారికి బాక్టీరియా ఊపిరి తిత్తుల్లో చేరుతుంది.లక్షణాలు ఉన్న వారు క్షయ వ్యాధి గళ్ళ పరీక్షలను ఉచితంగా డి యం సీ లో చేస్తున్నారు.ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు.2025 కు క్షయ రహిత సమాజం కోసం అందరం పాటుపడాలని వైద్యాధికారులు డా.శ్రీనివాసులు డా నజీర్ బాషా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ .ఫార్మాసి ఆఫీసర్ శ్రీధర్ ,హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సీ హెచ్ ఓ లు హెల్త్ అసిస్టెంట్ లు మహిళా ఆరోగ్య కార్యకర్త లు ఆషా కార్యకర్త లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మనాలీ స్మృతులు గ్రంధావిష్కరణ



మదనపల్లె,మేజర్‌న్యూస్: మదనపల్లె మహిళా డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకు రాలు జింకల మోహన వల్లి రచించిన తమయాత్రా అనుభవాల గ్రంథం అయిన మనాలీ స్మృతులు యొక్క గ్రంధావిష్కరణ ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో జ్ఞానోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల సెంట్రల్ హాలు యందు ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు అధ్యక్షత వహించగా హిమాలయ పర్వతాలలోని మనాలిలో ఎన్.ఎస్.ఎస్ క్యాంపులో పాల్గొన్న మోహన్ వల్లి తమ అనుభవాలను అద్భుతంగా గ్రంథ రూపంలోకి తీసుకువచ్చారని తెలుపుతూ అభినందనలు అందజేశారు. రచయిత, సాహితీ విమర్శకులు అయిన వేంపల్లి సికిందర్ గ్రంధా విష్కరణ గావించి హిమాలయాలలో తాము మనాలిలో పర్యటించిన జ్ఞాప కాలను సభికులకు నివేదించారు.కథ,నవలా రచయిత సాహితీ సద్విమర్శకులు అయిన టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి గ్రంథ సమీక్ష కావిస్తూ ఎలెక్స్ హేలి, ఎం.ఆదినారాయణ,కట్టమంచి బాలకృష్ణారెడ్డి, మధురాంతకం నరేంద్ర మొదలైన వారి రచనల బాటలో సాగిన 'మనాలి స్మృతులు' గ్రంధాన్ని గూర్చి వివరిస్తూ కూలంకషంగా సమీక్షించారు. ఎం.శ్రీనివాసుల ప్రసంగిస్తూ సమాజం లో ఎవరినైనా సరే ప్రోత్సహించడానికి సామాజిక స్పృహ కలిగిన వారందరూ ముందుకు రావాలని,అందుకు ఉదాహరణలుగా కొన్ని విషయాలను తెలియజేశారు.రచయిత్రి జింకల మోహన వల్లి హార్సిలీ కొండలలో ఎన్ఎస్ఎస్ క్యాంపుతో మొదలుపెట్టి హిమాలయ పర్యటన వరకు తమ అనుభవాలను వివరిస్తూ వాటిలో కొన్నింటిని ఈ గ్రంథంలో పొందు పరిచామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కవయిత్రి మాకం ప్రసన్నలక్ష్మి, ప్రసాద రావు,విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు,కొడవటి ప్రభాకర్, జి.బాలాజీ,పండిత వాసా కృష్ణమూర్తి, ఆలూరి సురేష్, కురలి వెంకట రమణ, డాక్టర్ టి.టీ.పి మోహన్ బాబు,డాక్టర్ గురుమూర్తి,ఉమా శంకర్, గణేష్ విద్యార్థి,డాక్టర్ రమణాచారిణాచారి,చెన్నూరి పవన్ కుమార్, వి.ఎం.నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం దిగ్విజయం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి

పుల్లంపేట,మేజర్‌న్యూస్: కనకరుద్రమ్మ తిరుణాళ్ళ సందర్భముగా 5వసారి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమము అమ్మవారి ఆశీర్వాదము, దాతలసహకారముతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమము దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినదని దాదాపు 2000 మంది అన్నదాన కార్యక్రమము నందు పాల్గొన్నారని సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి తెలిపారు. మేము దాతల సహాయసహకారములతో ఈకార్యక్రమము ఏర్పాటు చేపట్టడం జరిగినదని కార్యక్రమము దిగ్విజయం కావడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారిఆశీర్వాదము ప్రతి క్క దాత, సంఘ సభ్యులు, ప్రజలందరిపై ఉండాలని అమ్మవారి ప్రార్థిస్తున్నామని కోరడం జరిగినది . ఈ కార్యక్రమము నందు రాష్ట్ర నాయకులు గుణశేఖర్,కోశాధికారి నరసింహులు, పెనగలూరు అధ్యక్షులు తిరుపాల్, సంఘ సభ్యులు ఆనంద్, జ్యోతీశ్వర్ నాయుడు, శ్రీనివాసులు, వాలంటీర్లు నాగార్జున, మురళీ, సుధ, సాయికిరణ్, మధన్ మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివనాయుడు, శ్రావణ్ నాయుడు, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలినాయునిపల్లెలో కార్డెన్ సర్చ్



నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్: కేంద్ర బలగాలతో కలిసి నిమ్మనపల్లి ఎస్ఐ లోకేష్ రెడ్డి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మండలంలోని బాలినాయునిపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల అటవీప్రాంతాల్లో శనివారం పారామిలిటరీ సోదాలు నిర్వహించి నాటుసారా తయారుచేయడానికి ఉపయోగించే తుమ్మ చెక్క ఊట 700లీటర్లు ధ్వంసంచేశారు. గ్రామానికి చెందిన బాలేసురేంద్రను అదుపులోకి తీసుకొని 10 లీటర్ల నాటుసారా సీజ్ చేసి కేసునమోదు అనంతరం అరెస్టు చేశామని ఎస్.ఐ. తెలిపారు.

# అనుమతి లేని ప్రచారాలు చేయరాదు



పెనగలూరు,మేజర్ న్యూస్ : పెనగలూరు మండలంలోని పెనగలూర్ సబ్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ బి బలగాల చే కాకర్ల వారి పల్లి ఎగువపల్లి, ముద్రపల్లి ,గోవిందం పల్లి లో కవాతు నిర్వహించారు .ఈ సందర్భంగా పెనగులూరు ఎస్సై సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఆదేశాల మేరకు ఎవరైనా సమావేశాలు సభలు వాటి వాహనాలకు పబ్లిక్ మీటింగ్ కు హాజరయ్యే ప్రతినిధులకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నా రిటర్నింగ్ ఆఫీసర్ అనుమతి కచ్చితంగా తీసుకోవాలని, లేనియెడల ఎన్నికల ప్రవర్తన నీయమావళి ఉల్లంఘన చర్యలుగా పరిగణించి కేసులో నమోదు చేయబడునని, పార్టీ జెండాలతో బ్యానర్లతో ప్రచారాలు చేయకూడదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెనగలూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న చారిత్రాత్మకమైన పరిశుద్ధ.పేతురుబీపరిశుద్ధ.పౌలు (ఎస్పిజి) సి.ఎస్.ఐ.పట్టణ దేవాలయం లో మట్టల ఆదివారం ను ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే కు ముందున్న ఆదివారం ను "మట్టలాదివారం" అంటారు. ఇంగ్లీష్ లో "పామ్ సండే" అంటారు. మ్రాను కొమ్మల ఆదివారం అనీ, యేసుప్రభువు యెరూషలేములో విజయోత్సవంతో ప్రవేశించిన దినం అనీ వివిధ రకాలుగా పిలుస్తారు. యేసు,ఆయన శిష్యులు ఓలీవల కొండ దగ్గర ఉన్న 'బేత్పగే' గ్రామం దగ్గరకు వచ్చారు.తన శిష్యులలో ఇద్దరిని పిలిచి అదిగో మనకు ఎదురుగా ఉన్న గ్రామానికి వెళ్ళండి. అక్కడ ఒక గాడిద కట్టబడి ఉంటుంది.దాని కట్లు విప్పి తోలుకొని రండి.ఎవరైనా మిమ్మల్ని ప్రశ్నిస్తే ఇది ప్రభువునకు కావాలని చెప్పండి అని అన్నాడు.శిష్యులు ఆ గ్రామానికి వెళ్లారు.కట్టబడి ఉన్న గాడిద కట్లు విప్పారు.అక్కడ ఉన్న వారు ఎందుకని అడిగారు. ప్రభువుకు కావాలని జవాబిచ్చారు.వారు అందుకు అంగీకరించారు. యేసు ఆ గాడిద మీద యెరూషలేము వైపు ప్రయాణం సాగించారు.ఆ దారిపొడవునా జనసమూహములు నేలపై తమ వస్త్రాలను పరుస్తున్నారు.ఆ సమయంలో యెరూషలేము వీధుల్లో ఇసుక వేసిన రాలనంత జనం ఉన్నారు.అనేకులు ఖర్జూర పు మట్టలు చేతబూని, 'హెూసన్నా, హెూసన్నా' అంటూ గీతాలను అలపిస్తున్నారు.'హెూసన్నా'అంటే 'జయము' అని అర్థం.ఖర్జూర మట్టలు చేబూని చెట్లకొమ్మలు దారిపొడవునా పరిచి యేసుప్రభువును స్వాగతించారు గనుక "మ్రానుకొమ్మల" ఆదివారం అని పిలవడం జరిగింది. యేసు పాపం మీద, సాతాను మీద, తుదకు మరణం మీద విజయం సాధించనైయున్నాడు గనుక ఈ రోజును విజయోత్సవ యెరూషలేము ప్రవేశ ఆదివారం అని బైబిల్ పండితులు పేర్కొన్నారు. మొదట గురువులు మరియు భక్తులు ఈత మట్టలు పట్టుకొని చర్చి చుట్టూ గుడి ప్రదక్షణలు చేశారు.అనంతరం రెవరెండ్.సంజయ్ మధు, రెవరెండ్.ఆశిష్ గాబ్రియేల్ బాబు కలిసి భక్తులకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,బేబీ సరోజ,రవి క్రిస్తుధారి,శ్రీనివాస్ పాల్,రత్న సుభాషిణి, సాల్మన్, దయా మూర్తి,మోజేస్, ఎం.అరుణ, సంధ్యారాణి, అరుణ జ్యోతి, కీర్తి, విజయజ్యోతి,సైమన్ సత్యబాబు, డేవిడ్, ప్రసన్న, రాజు, సంగీత రావు, యెషయా, కే.జే.ప్రవీణ్ (చిన్ను), సుదానంద్, జానీ, ఎస్.ప్రవీణ్, అరుణ్, గీతారూత్,నిర్మల దయానిధి, భాగ్యమ్మ,సలోమి, వసంత కుమారి, నాగరాణి, సంఘం,స్త్రీల మైత్రి సభ్యులు, యువజనులు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో క్షయవ్యాధిని అంతం చేద్దాం...

బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : సమిష్టి కృషితో క్షయవ్యాధిని అంతం చేద్దామని వైద్యాధికారి కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా స్థానిక వైద్య సిబ్బంది, కృషి సంస్థ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బి. కొత్తకోట నగర పంచాయతీలో క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో క్షయ వ్యాధి లక్షణాల నిర్ధారణ పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆరిఫ్ ఉల్లా, హసీనా పర్వీన్, ల్యాబ్ టెక్నీషియన్లు రియాజ్, లక్ష్మీకాంత్, శ్రీనివాసులు, యల్లయ్య, కృషి సంస్థ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.